అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)

మంగళగిరి: అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి సోమవారం పరిశీలించారు. యర్రబాలెంలో సుమారు రూ.2.50 కోట్లు, బసవతారక నగర్‌లో రూ.60 లక్షలు, పారిశ్రామికవాడలో రూ.1.90 కోట్లతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించి, పనుల్లో నాణ్యత లోపించకుండా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నగరంలోని టిడ్కో ఇళ్లకు తాగునీరు, విద్యుత్ అందించేందుకు జరుగుతున్న ఓవర్ హెడ్ ట్యాంక్, సబ్ స్టేషన్ శ్లాబ్ నిర్మాణ పనులపై ఆరా తీశారు. రాజీవ్ గృహకల్ప వద్ద నిర్మాణం జరుగుతున్న మగ్గం షెడ్లను పరిశీలించి జూన్ 15వ తేదీ లోగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. అనంతరం నగరంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆత్మకూరు వైఎస్సార్ జగనన్న కాలనీకి చెందిన నలుగురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ జీవీ రామ్ ప్రసాద్, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ విజయ్‌కుమార్, పార్టీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు, బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, ఈదులమూడి డేవిడ్ రాజు, దంటు బాలాజీరెడ్డి పాల్గొన్నారు.



యర్రబాలెంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

జగనన్నతోనే దివ్యాంగులకు భరోసా

వికలాంగుల రాష్ట్ర కమిటీ నాయకులు

తాడేపల్లిరూరల్: జగనన్న ప్రభుత్వంలోనే దివ్యాంగులకు భరోసా లభించింది. రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది కులం కార్డు అడ్డంపెట్టుకుని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇకనైనా అలాంటివి మానుకోకపోతే రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులు వారికి బుద్ధి చెబుతారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగుల కమిటీ సభ్యులు హెచ్చరించారు. సోమవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం వద్ద దివ్యాంగుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దివ్యాంగులకు, వారి అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టానికి భద్రత కల్పిస్తూ సుమారు 51 గైడ్‌లైన్స్‌తో రూల్స్ ఏర్పాటు చేసి మాకు ఒక రక్షణ కవచాన్ని అందించారని అన్నారు. దివ్యాంగులపై మీకు చిత్తశుద్ధి ఉంటే గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి వారి విషయంలో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కరోనా సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్క దివ్యాంగుడి పెన్షన్‌ని ఇంటి వద్దకు పంపి ఆదుకున్నారని అన్నారు. కొంతమంది అమాయక వికలాంగులను అడ్డం పెట్టుకుని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తామనడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసే ప్రతి కార్యక్రమాన్ని తిప్పి కొడతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ రాజు, తిరుపతి నెల్లూరు, కడప రీజనల్ కో ఆర్డినేటర్ కొమ్మిరెడ్డి శివారెడ్డి, బాపట్ల జిల్లా అధ్యక్షులు చెల్లా రామయ్య, గుంటూరు జిల్లా అధ్యక్షులు నూర్‌బాషా, అల్లా భక్షు, రాష్ట్ర నాయకులు బండారు దుర్గారావు, బొక్క అగస్టీన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగుల కమిటీ సభ్యులు

చలివేంద్రం ప్రారంభం

ఫిరంగిపురం: మండలంలోని రేపూడి గ్రామ సచివాలయం వద్ద సోమవారం చలివేంద్రాన్ని సర్పంచి చిట్టా అంజనీదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర చిన్న పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టా అంజిరెడ్డి, కార్యదర్శి గజేంద్ర, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.





ఇస్త్రీ బండ్లు అందజేత

తాడేపల్లిరూరల్: కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లిలో ఎమ్మెల్యే ఆర్థిక సహాయంతో ఇద్దరికి ఇస్త్రీ బండ్లను వైఎస్సార్ సీపీ తాడేపల్లి అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారంజిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మేడా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నపోతుల దుర్గారావు, తాడేపల్లి పట్టణ ఎస్సీ, బీసీ కన్వీనర్లు ముదిగొండ ప్రకాష్, బత్తుల దాసు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిలుకోటి శ్రీనివాస మధు, మాజీ కౌన్సిలర్ వేముల లక్ష్మి, రోజా, పార్టీ నాయకులు సింహాద్రి గోపి, తొట్టంపూడి వికాస్ పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు M.V. సత్యనారాయణగారు వగైరాల పంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా...

మా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని హరీరామ్ ఖుషలాని గారి కుమారుడు కిరణ్ ఖుషలాని గారి నుండి క్రయము పొందుటకు ఖరారుపడి కొంత సొమ్ము బయానాగా చెల్లించియున్నారు. షెడ్యూల్ దాఖల ఆస్తిని కిరణ్ ఖుషలాని గారు ది. 17-04-2014 తేదిన, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసు నందు డాక్యుమెంట్ నెం. 3333/2014గా రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు ద్వారా క్రయము పొందియున్నారని, సదరు తేదీ నుండి షెడ్యూల్ ఆస్తి వారియొక్క స్వాధీన హక్కుభుక్తములలో వుండియున్నదని, షెడ్యూల్ ఆస్తిపై ఏ విధమైన తనఖాలు ఛార్జీ, భాగలబ్ధి తగాదాలు గాని, కోర్టు జప్తులుగాని లేవని నమ్మించి మా క్లయింట్లకు విక్రయించబోవుచున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనను ఏవైనా హక్కులుగాని, క్రయముగాని వున్న ఎడల, ఈ ప్రకటన తేదీ నుండి వారం (7) దినములలోపు మాకు వ్రాత పూర్వకముగా, రిజిష్టర్ పోస్ట్ ద్వారా తెలియజేయగలరు. లేనిచో తదుపరి వచ్చు క్లయిములుగానీ, అభ్యంతరములు గాని చట్టరీత్యా చెల్లనేరవు మరియు మా క్లయింట్లను బైండు చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రారు వారి యిలాకా, తాడేపల్లి మండలం, ప్రాతూరు గ్రామ పంచాయతిలో చేరిన గుండిమెడ గ్రామం తాలూకు డీ.నెం. 78/బి దాఖల య.0.60 సెంట్లు స్థలాస్థి తేటి మెరక భూమికి **సరిహద్దులు: తూర్పు:** వల్లభాని వెంకట సుబ్బమ్మ గారి భూమి హద్దు; **దక్షిణం:** చింతా మంజుశ్రీ వగైరాల భూమి హద్దు; **పడమర:** సర్వీస్ రోడ్డు; **ఉత్తరం:** తాళ్ళూరి సత్యనారాయణ గారి భూమి హద్దు.

— ఇట్లు —

డి.పి. రామకృష్ణ, జి. రామారావు, డి. పృధ్వి న్యాయవాదులు.

డోర్. నెం. 59-5-2, ITI, బస్టాపు లైన్, అశోక్ నగర్, విజయవాడ-10

✆ 9849082858

మొక్కజొన్న కొనుగోలు చేయాలి



తాడేపల్లిరూరల్: రైతుల వద్ద ఉన్న మొక్కజొన్నను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న కల్లాలలో తడిసి రంగు మారిన కారణంగా మొక్కజొన్న వేసి రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. రంగు మారిన మొక్కజొన్నను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు పాములు, నాగయ్య పాల్గొన్నారు.







క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నేత సంజీవరెడ్డికి నివాళి

మంగళగిరి: నగర పరిధిలోని నూతక్కికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు భీమిరెడ్డి సంజీవరెడ్డి చిరస్మరణీయుడని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కొనియాడారు. ఇటీవల ప్రమాదవశాత్తూ మృతి చెందిన సంజీవరెడ్డి సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు, బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, ఈదులమూడి డేవిడ్ రాజు, దాసరి వీరయ్య పాల్గొన్నారు.

జూన్ 15 నాటికి చెత్తను పూర్తిగా తరలించాలి

మంగళగిరి: డంపింగ్ యార్డులోని చెత్త తరలింపు ప్రక్రియ వేగవంతం చేసి జూన్ 15 నాటికి పూర్తిగా తరలించాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అధికారులకు సూచించారు. సోమవారం నగరంలోని నిడమర్రు రైల్వేగేటు వెంబడి ఉన్న డంపింగ్ యార్డును సందర్శించి చెత్త తరలింపు ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అవసరమైతే అధిక వాహనాలు ఏర్పాటు చేసి చెత్తను పూర్తిగా తరలించి యార్డు ఆవరణలో స్థలాన్ని పార్కుగా అభివృద్ధి పరిచి స్థానిక ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా తీర్చిదిద్దాలన్నారు.

మాదిగలపై కేసులు ఎత్తివేయాలి

మంగళగిరి: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో టీడీపీ పాలనలో కురుక్షేత్ర మహాసభ నిర్వహించిన సమయంలో పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని దళిత సంఘ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ఐబీఎస్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో దళిత సంఘ నేతలు చిలువూరు నాగరాజు, కె.బాబూరావు, బి సాంబయ్య, ఈ.రమేష్, ఎం.రాజ్‌కుమార్, ఎస్.అర్జునరావు, కె.కిరణ్ పాల్గొన్నారు.

జూదరులకు జైలు

తెనాలిరూరల్: పేకాట ఆడుతూ పోలీసులను చిక్కి.. ఆపై కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. గతేడాది జూన్ 23న కఠెవరంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించగా జూదరులు పట్టుబడ్డారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు లంకే అజయ్‌కుమార్, కొండ లక్ష్మీనారాయణ కోర్టుకు హాజరుకాకుండా, పోలీసులను తప్పించుకు తిరుగుతున్నారు. వీరిని రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు గుర్తించి అదుపులోకి తీసుకుని సోమవారం కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి పి. రాజశేఖర్ నిందితులకు ఎనిమిది రోజుల జైలు శిక్ష విధించగా పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

2న శివాజీ సామ్రాజ్య దినోత్సవ శోభాయాత్ర

తెనాలి: ఛత్రపతి శివాజీ సామ్రాజ్య దినోత్సవ శోభాయాత్ర జూన్ 2న పట్టణంలో నిర్వహించనున్నారు. స్థానిక సుల్తానాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి సాయంత్రం 4 గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభించి, పట్టణంలో కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. శోభాయాత్ర విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. శివాజీ స్మారక సమితి అధ్యక్షుడు మైలా హరికృష్ణ, సభ్యులు మంచాల రత్నరాజు, దుర్గారావు, లక్ష్మీనారాయణ, రామిశెట్టి గోపి, మణికంఠ, హరివెంకట్, తరుణ్‌గోపి, బసవయ్య పాల్గొన్నారు.

నేడు ఆర్టీసీ స్థలాల లీజుపై సమావేశం

తెనాలి: ఏపీఎస్ ఆర్టీసీ, తెనాలి డిపో పరిధిలోని ఖాళీ స్థలాలను పదిహేనేళ్ల ప్రాతిపదికన లీజుకు ఇచ్చేందుకు ఓపెన్ టెండర్లు పిలిచినట్టు డిపో మేనేజరు ఎ.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్లకు సంబంధించి బిడ్డర్లతో మంగళవారం ఉదయం 11 గంటలకు డిపోలో సమావేశం ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

తెనాలి: పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 31న నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉయం 11.30 గంటలకు సమావేశం సమావేశం జరుగుతుందని, అజెండాలోని 47 అంశాలను చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కాలపరిమితి పూర్తయిన మున్సిపల్ దుకాణాల లీజు గడువు రెన్యువల్, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల విజ్ఞప్తుల మేరకు పలు వార్డుల్లో చేపట్టాల్సిన సీసీ డ్రెయిన్ల నిర్మాణం వంటి అంశాలను అజెండాలో పొందు పరిచినట్టు తెలిపారు. అలాగే పట్టణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ల పై సమావేశంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

రాజధానిలో పేదవాడిదే విజయం

- పార్టీ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్
- బాబు వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ



తాడికొండలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న పార్టీ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: రాజధానిలో పేదవాడికి చోటు లేకుండా చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబు కోర్టుల్లో ఎన్ని తప్పుడు కేసులు వేయించినా చివరకు పేదవాడికే విజయం దక్కిందని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. పేదల ఇళ్ల స్థలాలను సమాధులతో పోల్చిన చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం తాడికొండ అడ్డరోడ్డు నుంచి తుళ్లూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ దళితులంటే చంద్రబాబుకు ముందు నుంచి చులకన భావం ఉందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను రాజధాని ప్రాంతంలో రానీయకుండా ఉండేందుకు హైకోర్టులు, సుప్రీంకోర్టులకు వెళ్ళి అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. పేదల ఇళ్ల స్థలాలను సమాధులతో పోల్చిన బాబు 14 ఏళ్ళలో పేదవాడికి సెంటు భూమి అయినా ఇచ్చాడేమో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. ఎన్నికల రాగానే మహిళలు, పేదలను మోసగించడం పరిపాటిగా మారిందని చెప్పారు. స్పష్టత లేని మేనిఫెస్టోను ప్రకటించి మోసం చేయాలని చూస్తున్న బాబును ప్రజలు నమ్మరన్నారు. 14 సంవత్సరాల పాలనలో రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి అటు మహిళలు, ఇటు రైతులను మోసం చేసిన బాబు ఇంటికో ఉద్యోగం పేరుతో నిరుద్యోగులనూ నిలువునా ముంచి ఉద్యోగాలు లేకుండా చేశాడని మండిపడ్డారు.

ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ప్రజలను మోసం చేసేందుకు బాబు మళ్ళీ బూటకపు హామీలకు దిగాడని, ఆయన ఎన్ని ఆల్ ఫ్రీ హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మరని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన జగనన్నకే ప్రజల మద్దతు ఉంటుందని తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ రూ.1లక్ష నుంచి రూ.5 లక్షల వరకు సంక్షేమం నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే బదిలీ బదిలీ అయిందని చెప్పారు. తాడికొండ అడ్డరోడ్డు నుంచి తాడికొండ మీదుగా పెదపరిమి, తుళ్లూరు వరకు భారీగా బైకులు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. తుళ్లూరు తులసీ థియేటర్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తుళ్ళూరు, తాడికొండ మండలాలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

విలువైన భూముల్లో ఇళ్లపట్టాలు

- ఒకవైపు సీఆర్‌డీఏ మరోవైపు నేషనల్ హైవే
- భవిష్యత్తులో సెంటు రూ.15 లక్షలు పలికే అవకాశం
- ప్రతి అక్క చెల్లెమ్మకు ఇదే జగనన్న భరోసా
- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి అక్కా, చెల్లెమ్మ సొంతింట కల నెరవేరాలనే ఉద్దేశ్యంతో సీఆర్‌డీఏ పరిధిలో విలువైన భూములు ఇచ్చారని మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు ప్రాంతాలకు చెందిన 435 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆర్కే ప్రతి ప్లాటు వద్దకు వెళ్లి అక్కాచెల్లెమ్మలకు స్థలం పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఆర్‌డీఏ పరిధిలో చిన కాకాని నుంచి ఎన్టీఆర్ జిల్లా గన్నవరం వరకు నిర్మించే నేషనల్ హైవేకు అతి సమీపంలో ఇళ్లపట్టాలు అందజేశారని, రెండు మూడు సంవత్సరాల్లో ఈ భూముల విలువ రూ.15 లక్షల వరకు వెళుతుందని ప్రతి అక్కా చెల్లెమ్మకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న భరోసా అని ఆయన అన్నారు. కొంతమంది ఈ స్థలాలు మళ్లీ లాక్కుంటారని పుకారు పుట్టిస్తున్నారని, అలాంటిది ఏమీ జరగదని, ఆరు నెలల్లో ప్రభుత్వ సహాయ సహకారాలతో ప్రతి ఒక్క అక్కా చెల్లెమ్మకు ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రాతూరు ఎంపీటీసీ మాజీ సభ్యుడు రెడ్డిబత్తుల సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రాతూరు మేరీరాణి, పార్టీ తాడేపల్లి రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంకురు మరియబాబు, కొలనుకొండ అధ్యక్షుడు నూతక్కి శ్రీను, నాగరాజు, ఇప్పటం సొసైటీ ప్రెసిడెంట్ ఎం.సాంబశివరావు, న్యాయవాది బాజీగంగాధర్ పాల్గొన్నారు.



జగన్ బాబు మా కెంతో మేలు చేశారు..

వయసు మళ్లిన మాలాంటి వారికి జగన్‌బాబు ఇచ్చిన భరోసా ఈ ఇంటి స్థలం. ఎటువంటి ఆధారం లేని మాలాంటి వారికోసం కన్నకొడుకులా ముందుకు వచ్చి రాజధాని ప్రాంతంలో సెంటు భూమిని కేటాయించారు. ఈ స్థలం మా పేరున రిజిస్ట్రేషన్ అయ్యింది. ఇప్పుడు మేము కూడా లక్షాధికారులమే.

– వెంకటలక్ష్మి, చిర్రావూరు



చిర్రావూరు అయినా, కృష్ణాయపాలెం అయినా ఒక్కటే..

మాలాంటి వారికి చిర్రావూరు అయినా, కృష్ణాయపాలెం అయినా ఒక్కటే. చిర్రావూరు అభివృద్ధి చెందడానికి పది నుంచి 15 ఏళ్లు పడుతుంది. కనీసం మా ఊరు నుంచి బస్సు సౌకర్యం కూడా లేదు. కృష్ణాయపాలెం అభివృద్ధి చెందుతోంది. ఇక్కడి నుంచి విజయవాడ వెళ్లడానికి ప్రతి గంటకు బస్సులు ఉన్నాయి. అంతకన్నా ఏం కావాలి?

– షర్మినా, చిర్రావూరు

ఫోర్టిఫైడ్ బియ్యంపై అపోహలు వద్దు



తాడేపల్లిలో ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎఫ్‌సీఐ అధికారులు

తాడేపల్లిరూరల్: ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగంపై అపోహలు వద్దని ఎఫ్‌సీఐ తాడేపల్లి కృష్ణా కెనాల్ డిపో మేనేజర్ జి.సుకుమార్ అన్నారు. తాడేపల్లి అంజిరెడ్డి కాలనీలో ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫోర్టిఫైడ్ రైస్ వినియోగంలో ఉన్న అపోహలను తొలగించడానిక భారత ఆహార సంస్థ ఆహార నిల్వల గోదాము, కృష్ణాకెనాల్ డిపో ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. భారత దేశం ఎదుర్కొంటున్న ఆహార లోపాన్ని నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని విరివిగా ఉపయోగించాలని అన్నారు. రక్తహీనత, సూక్ష్మ పోషకాల లోపాన్ని నివారించాలంటే ఫోర్టిఫైడ్ బియ్యాన్ని వాడాలని అన్నారు. మేనేజర్ క్యూసి ఇ.రామ్ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు, గర్భిణులు మరియు బాలింతలకు కావలసిన ఐరన్, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బీ12 ఫోర్టిఫైడ్ బియ్యంలో అధికంగా లభిస్తాయని వివరించారు. కార్యక్రమంలో క్యూసి మేనేజర్ ఎం.ఎస్.శశికళ, డిపో మేనేజర్ నర్గీస్ పాల్గొన్నారు.

కాల్వల మరమ్మతులు చేపట్టండి

'స్పందన'లో అర్జీ అందజేత



తెనాలి: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పది అర్జీలు అందాయి. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లా కార్యాలయ విధుల్లో ఉండటంతో డిప్యూటీ కలెక్టర్ వాణి, ట్రెనింగ్ డిప్యూటీ కలెక్టర్ సాయిశ్రీ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పరిపాలనాధికారి డి.వెంకటేశ్వర్లు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కృష్ణాపశ్చిమ డెల్టాలో పంట కాల్వలకు మరమ్మతులు చేట్టాలని తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. వేసవిలో కాల్వలు, లాకు గేట్లకు చేపట్టాల్సిన మరమ్మతులను ఈ సీజనులో ఇప్పటివరకు ప్రారంభించనే లేదని అధికారులకు వివరించారు. సంఘ నాయకులు దరిశి శివకోటేశ్వరరావు, బొమ్మదేవర వెంకటేశ్వరరావు, రావూరి శివశంకర రావు, నారాయణం కమల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పరిశీలన



ప్రకృతి వ్యవసాయం పద్ధతుల వివరాలు తెలుసుకుంటున్న ఎలెక్సా రూసో

తాడేపల్లిరూరల్: కాలిఫోర్నియాలో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన ఎలెక్సా రూసో సోమవారం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక గ్రామంలో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని డీపీఎం అడిషనల్ జానకమ్మతో కలసి పరిశీలించారు. తొలుత పెనుమాకలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి వారి విధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆకు కూరల మడులను సందర్శించి, ప్రకృతి వ్యవసాయానికి ఎటువంటి పద్ధతులు వాడుతున్నారు, కషాయాలు, వాటి ఉపయోగాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐసీటీ వెంకటరమణరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జి శ్రీదేవి పాల్గొన్నారు.

30 మందికి సెల్‌ఫోన్ల అప్పగింత

నగరంపాలెం: సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారి కోసం నాలుగు నెలల కిందట ప్రారంభించిన పోలీస్ వాట్సాప్ నంబర్‌కు విశేష స్పందన లభిస్తోందని జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ తెలిపారు. నగరంపాలెంలోని జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ) ఆవరణలో సోమవారం 30 మందికి సెల్ ఫోన్లను తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారి కోసం వాట్సాప్ నంబర్ 86888 31574ను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ నంబర్‌ను బాధితులు సద్వినియోగం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు వందల్లో మొబైల్‌ఫోన్లను అప్పగించామని వెల్లడించారు.

ఏపీలో చిత్రపరిశ్రమకు ఊతం ఇవ్వాలి

- మా–ఏపీ వ్యవస్థాపకుడు, సినీదర్శకుడు దిలీప్‌రాజా



తెనాలి: రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో తీసిన సినిమాలకు రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ నుంచి ఎలాంటి సబ్సిడీ అందనేలేదని మా–ఏపీ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా అన్నారు. తెనాలిలోని మా–ఏపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో సంస్థ చైర్మన్‌గా పనిచేసిన అంబికా కృష్ణ నుండి ఇప్పటి వరకు రాష్ట్రంలో తీసిన సినిమాలకు సబ్సిడీ ఇవ్వలేదన్నారు. అలాంటప్పుడు రాష్ట్రంలో సినిమాలు తీసేందుకు దర్శక, నిర్మాతలు ఎందుకు ముందుకొస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన అనంతరం సినిమా పరిశ్రమ అభివృద్ధిపై ఎందుకింత ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో తెలియటం లేదన్నారు. సినీ పరిశ్రమకు ఏదైనా మేలుచేస్తే చలనచిత్ర అభివృద్ధి సంస్థ శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. విజయవాడ భవానీ ద్వీపంలో వైఎస్సార్ పేరుతో ఫిలిమ్ సిటీ ఏర్పాటుచేస్తే, ఆంధ్రలో పెద్ద హీరోల సినిమా షూటింగ్‌లు జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే కనీసం పది ఫ్లోర్లతో విశాఖలో పూర్తిస్థాయి స్టూడియోలు నిర్మించి నిర్మాతలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.



ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) చేతుల మీదుగా పట్టాలను అందుకుంటున్న లబ్ధిదారుల ఆనందోత్సాహం

సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి

- నవులూరులో కోలాహలంగా ఇళ్ల పట్టాల పంపిణీ
- 496 మంది లబ్ధిదారులకు పట్టాలను అందజేసిన ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి: నగర పరిధిలోని నవులూరులో ఇళ్ల పట్టాల పంపిణీ కోలాహలంగా కొనసాగింది. సోమవారం ఉదయం 7 గంటలకు ఇళ్లపట్టాల పంపిణీ కొరకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) చేరుకోగా అప్పటికే లబ్ధిదారులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆర్కే లబ్ధిదారులకు పట్టాలు అందజేసి జగనన్నకు అండగా నిలవాలని కోరారు. నగరపరిధిలోని యర్రబాలెం 1,2,3 సచివాలయాల పరిధిలోని 425 మంది లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దేనన్నారు. పేదలకు స్థలాలు దక్కకూడదని ప్రతిపక్షం ఎన్నో కుట్రలు పన్నినా ప్రభుత్వం పేదల పక్షాన నిలిచి రాష్ట్రంలో సొంతిల్లు లేని ప్రతి పేదవాడి కల నెరవేర్చుతున్నామన్నారు. మంగళగిరి– తాడేపల్లి నగరంలోని 23వేల మంది పేదలకు స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు. స్థలాల పట్టాలు అందుకున్న లబ్ధిదారుల మొహంలో ఆనందోత్సాహం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవీ రామ్‌ప్రసాద్, మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ దొడ్డక శివపార్వతి, స్థానిక నాయకులు గుండాల శ్రీనివాసరావు, పలగాని కోటేశ్వరరావు, దొడ్డక కృష్ణ, దానబోయిన నాగయ్య, మేరిగ నాగేశ్వరరావు, ఎస్‌కే గౌస్,

చాలా ఆనందంగా ఉంది



ఇళ్లల్లో పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నా. వచ్చే ఆదాయం పిల్లలను పోషించడానికే సరిపోతుంది. మా లాంటి పేదలు సొంత స్థలం కొనుక్కోవాలంటే జీవితంలో జరిగే పని కాదు. సొంత ఇంటి పట్టాను అందజేయడం చాలా ఆనందంగా ఉంది. సొంతింటి కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రికి పేదలంతా అండగా ఉంటారు.

– మల్లాది ఉష, యర్రబాలెం

జీవితాంతం రుణపడి ఉంటాం..



ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ తోనే జీవిస్తున్నాం. ఇప్పటి వరకు కష్టపడగా వచ్చిన సొమ్ము ఇంటి ఖర్చుకే సరిపోయింది. ఈ వయస్సులో సొంత స్థలం పట్టా అందుకోవడం ఆనందంగా ఉంది. సొంత స్థలం ఏర్పడింది కనుక చిన్నపాటి ఇల్లు ఏర్పరుచుకోనైనా వృద్ధాప్యంలో ఆనందంగా బతికే అవకాశం కల్పించారు. ఇంత అవకాశం కల్పించిన కొడుకులాంటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం.

– షేక్ ఖాజాబీ దంపతులు, యర్రబాలెం

మా కల నెరవేర్చిన జగనన్నకు ధన్యవాదాలు..



సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని ఆవేదన చెందాం. ఇంటి పట్టాను అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఇంత కాలానికి సొంతింటి కల నెరవేర్చుతున్న ముఖ్యమంత్రి జగనన్నకు మా కుటుంబం అంతా రుణపడి ఉంటుంది. ఆటో నడిపగా వచ్చే డబ్బు కుటుంబ ఖర్చులకు, అద్దెలకే సరిపోవడం లేదు. తీసుకున్న ఇంటి స్థలంలో త్వరలోనే ఇళ్లు కట్టిస్తామని చెప్పడం ఆనందంగా ఉంది.

– షేక్ ఖమ్రున్నీసా, యర్రబాలెం

చంద్రబాబుది బూటకపు మ్యానిఫెస్టో

- వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్



మేడికొండూరులో వలంటీర్‌కు అవార్డు అందజేస్తున్న కత్తెర సురేష్‌కుమార్



తాడేపల్లిలో సన్మానం పొందిన వలంటీర్లతో ఎమ్మెల్సీ మురుగుడు, ఎమ్మెల్యే ఆర్కే తదితరులు

మేడికొండూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సువర్ణ పాలన చూసి తట్టుకోలేక చంద్రబాబు పిచ్చి మ్యానిఫెస్టో ప్రకటించాడని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ విమర్శించారు. మేడికొండూరులోని జెడ్పీ పాఠశాలలో వలంటీర్లకు వందనం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చూసి తట్టుకోలేని బాబు ఏం చేయాలో తెలియక మతిభ్రమించిన వాడిలా చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు వచ్చే సమయానికి అమలు కాని వాగ్దానాలు చేసి చంద్రబాబు ఆ తరువాత మ్యానిఫెస్టోలో చెప్పినవి అమలు చేయడం సాధ్యమా అంటారన్నారు. సీఎం వై.ఎస్.జగన్ అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వలంటీర్లు ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉంటుందని చెప్పారు. మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. ఈసందర్భంగా వలంటీర్లకు అవార్డులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, ఎంపీడీఓ శోభారాణి, పార్టీ మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, అబ్బాస్, బి.చినసాంబయ్య, కె.చెన్నయ్య పాల్గొన్నారు.

వలంటీర్లకు ఘన సన్మానం

తాడేపల్లిరూరల్: నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి పట్టణ, రూరల్‌లో వలంటీర్లుగా పనిచేస్తున్న వారికి సోమవారం రాత్రి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, కార్పొరేషన్ కమిషనర్ శారదాదేవి ఆధ్వర్యంలో ఘన సన్మానించారు. తాడేపల్లి పట్టణ, రూరల్‌లో 1249 వలంటీర్లు ఉండగా, తాడేపల్లి పట్టణానికి చెందిన నులకపేట వలంటీర్ దమ్ము నాగరాజుకు సేవా వజ్ర, ఉండవల్లికి చెందిన తుమ్మపూడి అనూషకు, వడ్డేశ్వరానికి చెందిన నగీనాకు సేవారత్నలు వరించాయి. 1246 మందికి సేవా మిత్ర లభించాయి. వీరిని ఘనంగా సన్మానించి ప్రభుత్వం అందజేసిన ప్రోత్సాహక నగదును అందజేశారు. కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి, ఏఈలు కిషోర్, ప్రవీణ్, ఆర్ఓ మురళి పాల్గొన్నారు.

కోర్టు ఉద్యోగి ఇంట్లో చోరీ

తెనాలిరూరల్: తెనాలి బాలాజీరావుపేటలో నివసిస్తున్న గుంటూరు కోర్టు ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. బాలాజీరావుపేటకు చెందిన పాలమూరి కృష్ణకిషోర్ గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో పని చేస్తుంటారు. ఇక్కడ అద్దె ఇంట్లో కుటుంబంతో ఉంటూ.. ప్రతి రోజూ విధులకు వెళ్లి వస్తుంటారు. నెల 27న శనివారం సాయంత్రం ఇంటికి తాళం వేసి, కుటుంబంతో కలసి ఊరు వెళ్లారు. సోమవారం ఉదయం ఇంటి యజమాని కృష్ణకిషోర్‌కు ఫోన్ చేసి, అద్దెకు ఉండే పోర్షను తలుపులు తీసి ఉన్నాయని చెప్పారు. కృష్ణకిషోర్ వచ్చి చూడగా ఇంట్లో బీరువా తలుపులు తెరచి ఉన్నాయి. వెంటనే త్రీటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ ఎం.విజయ్‌కుమార్ తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని పరిశీలించారు. తలుపు గొళ్లెం చాకచక్యంగా తొలగించి, లోనికి ప్రవేశించిన దుండగులు బీరువాలో ఉన్న 20 సవర్ల బంగారు ఆభరణాలు, పావుకిలో వెండి వస్తువులు, రూ. 70 వేల నగదును అపహరించుకెళ్లినట్లు గుర్తించారు. గుంటూరు నుంచి వచ్చిన క్లూస్ టీం ఆధారాలు సేకరించేందుకు ప్రయత్నించింది. చోరీకి గురైన సొత్తు విలువ రూ. 2.70 లక్షలు ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

జీజీహెచ్ ఉద్యోగుల సమస్యలపై వినతి

గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వడ్డె బాలయ్య ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంప్లాయీస్ సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఇచ్చిన వినతిపత్రంపై ఇప్పటి వరకు ఆసుపత్రి నుంచి పరిష్కారం లభించలేదని తెలిపారు. ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో ఈ–1, ఈ–2, అకౌంట్స్ సెక్షన్ విభాగంలో ఏ–4, ఏ–6 విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పనితీరుపై అభ్యంతరం వ్యక్తం చేశామని, గతంలో వారి సీట్లు మార్చాలని లిఖితపూర్వకంగా కోరినా ఇప్పటి వరకు చేయలేదని పేర్కొన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ మామూళ్లకు అలవాటు పడి ఉద్యోగుల్ని వేధిస్తున్నారని, ఆయన్ను తక్షణమే సరెండర్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ 30 నుంచి ప్రతిరోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆసుపత్రిలో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు బాలయ్య వెల్లడించారు.


జలయజ్ఞం
జనం మెచ్చిన జగనన్న పాలనకు
4 నాలుగేళ్ళు
సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో పాలన సాగిస్తూ...
దేశం గర్వపడే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో సామాన్య ప్రజలకు
అవసరమైన ప్రతి పనిని వారి ముంగిటకు చేరుస్తూ...
సంక్షేమ పాలన కొనసాగిస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి
పరిపాలన నాలుగేళ్ళు పూర్తైన శుభ సందర్భంగా
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మంగళగిరి తాడేపల్లి నగర వైయస్ఆర్‌సిపి అధ్యక్షునిగా
శ్రీ దొంతిరెడ్డి వేమారెడ్డి గారిని నియమించిన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారికి
హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తూ...
దొంతిరెడ్డి వేమారెడ్డి
మంగళగిరి తాడేపల్లి నగర వైయస్ఆర్‌సిపి అధ్యక్షులు
దొంతిరెడ్డి వేమారెడ్డి గారి అభిమానులు
మంగళగిరి తాడేపల్లి నగరం